# డా॥ వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం
## ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట - 533 214
## డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్

**కొబ్బరి మొక్కల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తుల స్వీకరణ**

తేది: 23-03-2023

డా॥వై.యస్.ఆర్.హెచ్.యు.-ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు గల ఈ పరిశోధనా కేంద్రం కొబ్బరి రైతాంగానికి శాస్త్రీయమైన నూతన సాంకేతిక పద్ధతులను అందించడంతో పాటు, నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే, కొబ్బరి నారుమొక్కలను కూడా అందిస్తూ కొబ్బరి రైతాంగం సుస్థిర ఆదాయాన్ని సాధించడంలో ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట శాస్త్రవేత్తలు విశేషమైన కృషి చేస్తున్నారు. ఈ పరిశోధన స్థానం నుండి ఈస్ట్‌కోస్ట్ టాల్ మరియు గోదావరి గంగ అనే రకాలను రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతులకు అందించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే 2023-24 సంవత్సరానికి గాను నాణ్యమైన మొక్కలు కావలసిన రైతులు జతపరచిన దరఖాస్తు ఫారంను పూర్తిచేసి, తగిన నకళ్ళు జతపరచి, **ప్రధాన శాస్త్రవేత్త & అధిపతి, డా॥వై.యస్.ఆర్.హెచ్.యు.- ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533 214** చిరునామాకు పోస్టు ద్వారా **తేది.31.05.2023** లోపల చేరునట్లు పంపించవలెను.

**సూచనలు:**

1. దరఖాస్తు ఫారం పూర్తి చేసి, తగిన నకళ్ళు (ఆధార్ కార్డు & పట్టాదారు పాసుబుక్ కాపీలు) జతపరచి, పైన సూచించిన చిరునామాకు పోస్ట్ ద్వారా **తేది.31.05.2023** లోపల చేరునట్లు పంపించవలెను.
2. దరఖాస్తు ఫారం మాకు అందిన తరువాత మీకు ఫోన్ మెసేజ్ ద్వారా మీ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ క్రమసంఖ్య తెలుపబడును.
3. దరఖాస్తు ఫారం స్వీకరించిన తరువాత మొక్కలు ఇచ్చుటకు పట్టే సమయం
   - ఎ. ఈస్ట్‌కోస్ట్‌టాల్ - 2 నెలల తరువాత
   - బి. గోదావరిగంగ - 11 నెలల తరువాత
4. రిజిస్ట్రేషన్ ప్రక్రియలోని క్రమసంఖ్యలు ఆధారంగా తగిన దరఖాస్తుదారునికి వారం రోజులు ముందు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి, ఎన్ని మొక్కలు ఇవ్వగలమో మరియు మొక్కల రకాల ధరను తెలియజేస్తారు.
5. సమాచారం అందిన తరువాత డిమాండ్‌డ్రాఫ్ట్ (డి.డి.) ప్రధాన శాస్త్రవేత్త & అధిపతి పేరు మీద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (UBI)/ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI), అంబాజీపేట శాఖ నందు చెల్లుబాటు అయ్యేలా తీసుకొని రావలెను.
6. వారంలో ప్రతీ బుధ, గురు మరియు శుక్ర వారాలలో మొక్కలు ఇవ్వబడును.
7. ఈస్ట్‌కోస్ట్ టాల్ కొబ్బరి రకము మొక్కలను గరిష్టంగా ఒక ఎకరా భూమికి 60 మొక్కలు వరకు ఇవ్వబడును.
8. గోదావరి గంగ (హైబిడ్) రకము మొక్కలను ఆ సంవత్సరం ఉత్పత్తి అయిన మరియు పంపిణీ చెయ్యవలసిన మొక్కల (దరఖాస్తుల) సంఖ్య ఆధారంగా ఇవ్వబడును.
9. పోస్టు ద్వారా ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడును. (ఒక వ్యక్తి ఒక కవరులో ఒక దరఖాస్తు ఫారం కంటే ఎక్కువ పంపినయెడల తిరస్కరించబడును)

B. Srinivasulu

ప్రధాన శాస్త్రవేత్త & అధిపతి 23.3.23

డా॥వై.యస్.ఆర్.హెచ్.యు.-ఉద్యాన పరిశోధన స్థానం,
అంబాజీపేట

**డా॥ వై.యస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం**
**ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట - 533 214**
**డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**కొబ్బరి మొక్కల రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు ఫారం**

1. దరఖాస్తు దారుని పేరు :

2. తండ్రి/తల్లి/భర్త/సంరక్షకుని పేరు :

3. లింగం (పురుషుడు / స్త్రీ) :

4. ఆధార్ నెంబరు :
(నకలు జతపరచవలెను)

5. మొబైల్ నెంబరు :

6. చిరునామా :

7. పట్టాదారు పాసుబుక్‌లో భూమి :
వివరం (నకలు జతపరచవలెను)

8. కావలసిన కొబ్బరి రకముల వివరములు:

| క్రమ సంఖ్య | కొబ్బరి రకము పేరు | కావలసిన మొక్కల సంఖ్య |
|---|---|---|
| 1. | గోదావరి గంగ (హైబ్రిడ్) | |
| 2. | ఈస్ట్‌కోస్ట్‌టాల్ (దేశవాళీ) | |

దరఖాస్తు దారుని సంతకం